నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
శనివారం 09 డిసెంబర్ 2023
పేజీలు 8

# దీపోత్సవం..దివ్యతేజం


స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

- కాల్వ బుగ్గలో లక్ష దీపోత్సవం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని దంపతులు
- ఆలయ ముఖ ద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- దీప కాంతులతో వెలిగిన బుగ్గ రామేశ్వర క్షేత్రం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసంలో వెలిగే ప్రతి ప్రతిమ మంగళ ప్రదం అంటారు. అదే ఒకే చోట వెలు గుల ఉత్సవం జరిగితే వేలాది మంది ఒకేచోట చేరి దీపాలు వెలిగిస్తే అది లక్ష మిగతా 2లో

### యధేచ్ఛగా
# అక్రమ ఇసుక రవాణా

- రాత్రి సమయంలో పోలీస్ స్టేషన్ ముందే తరలింపు
- నిద్రావస్థలో సంబంధిత అధికారులు


ట్రాక్టర్‌లలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక

**హాలహర్వి,మేజర్ న్యూస్:** హాలహర్వి మండలంలో అక్రమ ఇసుక రవాణా జోరందుకుంది. పగలు,రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుకనువేదావతి నదినుండి తోడేస్తున్నారు. హాలహర్విమండలంలో జె.హొసల్లి,గూళ్యం, బల్లూరు తదితర గామాల నదీ పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. పగలు పోలీసుల కళ్ళుగప్పి దొడ్డి దారిన తరలిస్తే రాత్రిళ్లు మాత్రం పోలీస్ స్టేషన్ ముందే పదుల సంఖ్యలో తరలిసుతాన్నరు. సెబ్ అధికారులు ప్రత్యేక దాడులు చేస్తున్నా కేవలం అక్రమ మద్యంపై మాత్రమే వారి దృష్టి ఉంది కాని ఇసుక తమకు సంభందం లేనట్లు వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రానికి 3 కి.మీ దూరంలో చెక్‌పోస్టు ఉన్నా ఇసుక రవాణ మాత్రం తగ్గడం లేదు. ఒక్క హాలహర్వి మండలంలోనే కాదు హొలగుంద మండలంలో మార్లమడికి రీచ్ నుండి కూడా ఇసుక అక్రమ రవాణా మిగతా 2లో

### గడప గడపకు
# అధికారమా.. అనధికారమా..!


మహబూబ్ వలి


పిచ్చిక నాగార్జున


జైనాబీ


చెరుకు శ్రీదేవి


ఖండే శ్యామ్‌సుందర్‌లాల్

- నంద్యాలలో ప్రోటోకాల్ వివాదం
- అధికార పిలుపుకు నోచుకోని ప్రతిపక్ష కౌన్సిలర్లు
- ప్రజాప్రతినిధులకు ఇచ్చే గౌరవం ఇదేనా..!
- ప్రభుత్వ లక్ష్యం అధికార యంత్రాంగానికి చెక్
- అధికార పార్టీకి యంత్రాంగం స్వామి భక్తి..

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ప్రభుత్వం గడప గడపకు ప్రభుత్వం పేరిట ప్రజా ప్రతినిధులను ప్రజల వద్దకు పంపుతుంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆయా వార్డులు, గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించడంతోపాటు ప్రభుత్వ పథకాల లబ్దిని లబ్దిదారులకు తెలియ జేసేందుకు వేదికగా చేసుకుంది. నంద్యాలలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం కాస్త అధికార పార్టీ కార్యక్రమంగా మారిపోయింది. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రతిపక్ష కౌన్సిలర్లు అధికార యంత్రాంగం పిలుపుకు నోచుకోలేక పోతున్నారు. ప్రభుత్వం లక్ష్యం ఘనంగా కనిపిస్తుంటే అధికార యంత్రాంగం ప్రభుత్వ లక్ష్యానికి చెక్ పెడుతుంది. అధికార పార్టీ పై యంత్రాంగం స్వామి భక్తిని చాటుకుంటుంది. ప్రజా ప్రతినిధులకు అధికార యంత్రాంగం ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రతిపక్ష కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నారు. నంద్యాల నియోజకవర్గంలో గడప గడపకు ప్రభుత్వం ముగిం పు దశకు చేరుకుంది. ప్రతిపక్ష పార్టీ నుంచి గెలుపొందిన కౌన్సిలర్లకు, ఎంపీటీసీలకు, సర్పంచ్‌లకు అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఆయా వార్డుల్లో, గ్రామాల్లో ప్రజా సమస్యలను అధికార పార్టీ చేతులెత్తేసినట్లుగా ప్రతిపక్షం ఆరోపిస్తుంది. నంద్యాలలో ప్రోటోకాల్ వివాదం తారా స్థాయికి చేరుకు ంది. ప్రోటోకాల్ పాటించని అధికార యంత్రాంగంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసే ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. నం ద్యాలలో దుమారం రేపుతున్న ప్రోటోకాల్‌పై మేజర్ న్యూస్ అందిస్తున్న కథనం ఇది..నంద్యాల నియోజకవర్గంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం 190వ రోజుకు చేరుకుంది. ఎమ్మెల్యే శిల్పా రవి మిగతా 2లో

# అయ్యో పాపం పసిపాప..

- కూల్ డ్రింక్ అనుకొని కుక్కల మందు తాగిన వైనం
- చిన్నారి పరిస్థితి విషమం, కర్నూలు ఆసుపత్రిలో చికిత్స


కుక్కల మందు తాగిన పల్లవి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఆభం శుభం తెలియని వయస్సు ఏడేళ్ల బాలిక, ఏదీ కూల్ డ్రింక్‌కో ఏదీ ప్రాణం తీసే మందో తెలియదు. పాపం పసిపాపకూల్ డ్రింక్స్ అనుకొని కుక్కకు గాయాలు అయితే వాడే మందును తాగి ప్రాణం మీదకు తెచ్చుకున్న సంఘటన గోనెగండ్ల మండలం పెద్దమరివీడు గ్రామంలోశుక్రవారం చోటు చేసుకుంది. బాలిక బంధువులు, గ్రామస్థులు తెలిపిన సమాచారం మేరకు పెద్దమరివీడు గ్రామంలో శివకేశవ్, రోషమ్మలను ముగ్గురు సంతానం అందులో పెద్దబిడ్డ పల్లవికి ఏడేళ్లు వయస్సు శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు పనుల నిమిత్తం పొలంకు వెళ్లారు. ఇంట్లో అవ్వ మాత్రమే ఉంది. అయితే ఇంట్లోని కుక్కకు దెబ్బ తగలడంతో గాయం మానేందుకు మందు సీసా తీసుకువచ్చారు. కుక్కకు మందు వేసిన తరువాత ఇంటి అరుగుపైనే కుక్క మందు సీసాను ఉంచారు. అప్పుడే ఆరుబైట ఆడుకొని వచ్చిన పల్లవి కూల్ డ్రింక్ సీసాను పోలి ఉన్న మందు సీసాను చూసి కూల్ డ్రింక్ అని తాగేసింది. కొంది సేపటికి పల్లవి స్పృహ కోల్పోడంతో దీన్ని గమనించిన అవ్వ కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు వచ్చి పల్లవి చేతిలో మిగతా 2లో

### అర్ధాంతరంగా ఆగిపోయిన
# అంగన్వాడీ భవనం


నిర్మాణ పనులు నిలిచిన అంగన్‌వాడీ కేంద్రం

- అసంపూర్తిగా అంగన్వాడీ భవన కేంద్రం..
- పట్టించుకోని పాలకులు , అధికారులు
- భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతున్న స్థానికులు,చిన్న పిల్లల తల్లిదండ్రులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలో స్థానిక ఎస్సీ కాలనీలో నెలకొల్పిన అంగన్వాడీ భవనం 8ఏళ్ళు గడుస్తున్నా నేటికీ అసంపూర్తిగానే మిగతా 2లో

# అయ్యో పాపం పసిపాప..

(మొదటిపేజి తరువాయి..)

కుక్కల మందు సీసా ఉండటంతో కుక్కల మందు తాగినట్లు గమనించి చికిత్స నిమిత్తం హుటాహుటిన ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ పరస్థితి విషమించడంతో వైద్యులు మెరుగైన వైద్యసేవల కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లమన్నారు. దీంతో కుటుంబ సభ్యులు కర్నూలు అసుపత్రికి తరలించారు. కుటుబం సభ్యులు బోరున విలపిస్తున్నారు.

## అర్థాంతరంగా ఆగిపోయిన అంగన్వాడీ భవనం

(మొదటిపేజి తరువాయి..)

మిగిలిపోయిందని ఎస్సీ కాలనీవాసు లు తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఈభవణానికి రూ. 8లక్షలు పైగా నిధులు  మంజూరు కాగా ఆ నిధులతోనే భవనం లింటిల్ వరకు నిర్మాణం పనులు చేపట్టారని.భవన నిర్మాణానికి నిధులు కొరత వల్ల ఈ భవనం పనులు అర్థాంతరంగా ఆగిపోయిందన్నారు. అంతేకాకుండా భవనాన్ని కొంద రు మల విసర్జన చేయడం వల్ల భవనం చుట్టుపక్కల ఉన్న వారికి దుర్వాసన వెదజల్లుతోందని వారు ఆవేదన వ్యక్తం చెందుతున్నామని పలువురు వాపోతున్నారు. భవనం నిర్మానం విషయం పై స్థానిక కాలనీవాసులు ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి సమస్యను తెలియజేసిన ఫలితమం లేకపోయిందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జోక్యం కల్పంచు కొని శిథిలావస్థకు చేరుకున్న అంగన్వాడీ భవన నిర్మాణం పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్సీ కాలనీవాసులు,అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ముందుకు తీసుకెళ్దాం..

**డోన్, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయాన్ని మరింత తీసుకెళ్ళేందుకు రైతులందరూ సిద్ధం కావాలని డిఏఓ మోహన్‌రావు, ఏడిఏ అశోక్‌వర్ధన్‌రెడ్డిలు రైతులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో ఆర్గానిక్ ఫీల్డ్ డే ఏఓ షఫీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగుంట్ల గ్రామంలో 49 మంది రైతులు 63 రకాలలో పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేశారని ప్రశంసించారు. 63 మంది రైతుల ధాన్యాన్ని బెంగుళూరులో పరీక్షించి అందులో ఎటువంటి రసాయన అవశేషాలు లేవని వీరందరికీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రభుత్వం ద్వారా ఇస్తామన్నారు. రైతులు సొంతంగా కాని ఎఫ్‌పిఓ ద్వారా గాని ఎక్కడైనా మార్కెటింగ్ చేసుకోవచ్చన్నారు. కేవలం 49 మంది రైతులకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామంలో ఉన్న ప్రతి రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించి నేలను, ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. రసాయన, పురుగు మందులు వాడకం ద్వారా భూమిలో ఉన్న పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు మరియు మిత్ర పురుగులు చనిపోవడం వల్ల పంట దిగుబడి తగ్గుతుందన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవలంబిస్తున్న ఏటిఎం మోడల్‌ను వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అడ్వైజరీ బోర్డు చైర్మన్ చంద్రన్న, ఎఫ్‌పిఓ అధ్యక్షులు వెంకటరాముడు, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ లక్ష్మినారాయణ, రమాదేవి, ఎల్-1 అశోక్, పులికొండ, రంగడు, తిరుమలి, రఘురామయ్య, ఆర్‌బికే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# గడప గడపకు అధికారమా..అనధికారమా..!

(మొదటిపేజి తరువాయి..)

నంద్యాల, గోస్పాడు మండలాల్లో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటున్నారు. కార్యక్రమం చివరి దశకు చేరుకుంది. నంద్యాల మున్సిపాలిటిలో 1, 21,27,34 వార్డుల్లో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 12వ వార్డులో స్వతంత్ర కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్‌లాల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆయా కౌన్సిలర్లకు అధికార పార్టీ నుంచి పిలుపు అందడం లేదు . ఆయా వార్డుల్లో ఆ పార్టీ ఇన్‌చార్జిలకు ప్రాతినిధ్యం లభిస్తుంది. ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయడంతోపాటు ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారానికి మార్గం చూపించే కార్యక్రమ లక్ష్యం అధికారుల తీరుతో నీరుగారిపోతుంది. సాక్ష్యాత్తు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఇదే అంశాన్ని ప్రతిపక్ష కౌన్సిలర్లు లేవనెత్తినప్పుడు మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సమాచారాన్ని కౌన్సిలర్లకు అందించాలని అధికారులకు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఆమె ఆదేశాలు బుట్టదాఖలు అయ్యాయి. ఆయా వార్డుల్లో ప్రజా సమస్యల పై అధికార పార్టీ చేతులేత్తేసినట్లుగా కనబడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఆయా వార్డుల్లో గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతి వార్డుకు రూ. 20 లక్షలు కేటాయించింది. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి వినియోగించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు లేకుండా ప్రభుత్వ కార్యక్రమం జరిగితే ప్రజా సమస్యలు ఎలా గుర్తిస్తారని ప్రతిపక్ష కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. ప్రోటోకాల్ వివాదాన్ని ప్రతిపక్ష పార్టీ ఆయుధంగా మలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రోటోకాల్ పాటించని అధికార యంత్రాంగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు కొందరు కౌన్సిలర్లు సిద్ధమవుతున్నారు.

# యధేచ్ఛగా అక్రమ ఇసుక రావాణా..

(మొదటిపేజి తరువాయి..)

గతంలో ఇక్కడ అక్రమ ఇసుక రవాణాపై నాటి అడిషనల్ ఎస్పి గౌతమిశాలిని దాడులు చేసి అరెస్టు చేశారు. కొత్తగా వచ్చిన జిల్లా ఎస్పి కృష్ణ కాంత్,సెబ్ అడిషనల్ ఎస్పిలు పదవి చేపట్టిన నెలలో మాత్రం అన్ని చెక్‌పోస్టులను తనిఖీ చేసి వెళ్లారే తప్ప ఇంతవరకు మళ్లీ చెక్‌పోస్టుకు వెల్లిన దాఖలాలు లేవు. అక్రమ ఇసుక రావణా విషయమై గతంలో ఆలూరుకు చెందిన సి.ఐను కూడా డదిలీ చేసినా పోలీసులు మాత్రం కళ్లు మూసుకొని అక్రమ ఇసుక రవాణాను పోత్రహిస్తున్నారు. ఇంతగా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతంటే అడ్డుకోవాల్సిన అధికారులు నిద్రావస్తలో ఉంటే అక్రమ దారులకు, అధికారులకు ఏమైనా భేరాలు ఉన్నాయో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాపై దాడులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**ఇసుక తరలింపుతో భూగర్భ జలాలు ఇంకిపోయాయి .. సిద్దప్ప.**

**జె.హొసల్లి.గ్రామం :** వేదావతి పరివాహక ప్రదేశాలలో అక్రమ ఇసుక రవాణాతో భూగర్భ జలాలు ఇంకిపోయాయని జె.హొసల్లికి చెందిన రైతు సిద్దప్ప వాపోయారు. అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా ప్రయోజనం లేదని రాత్రిపూట పచ్చని పొలాల్లో ఇసుకను తరలిస్తు పంటలను నాశనం చేస్తున్నారని వాపోయారు.

**అక్రమ దారులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.. :** హాలహర్వి మండలంలో అక్రమంగా కర్నాటక మద్యం, ఇసుక రవాణాను ప్రభుత్వం,అధికారులు ప్రోత్సహిస్తున్నారని సిపిఎం నాయకులు కృష్ణమూర్తి ఆరోపించారు.మండలంలో పగలు,రాత్రి తేడా లేకుండా పోలీస్‌స్టేషన్ ల ముందు తరలిస్తున్నారని సెబ్ అధికారులు రాత్రి పూట గస్తీ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

# క్రీడా స్ఫూర్తిని కనబరచి జిల్లాకు పతకాలు తీసుకురావాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** క్రీడా స్ఫూర్తిని కనబరచి రాష్ట్రస్థాయిలో జిల్లాకు షూటింగ్ బాల్ పోటీలలో జిల్లా క్రీడాకారులు పాల్గొని పతకాలు తీసుకరావాలని 26వవార్డు కార్పొరేటర్ లక్ష్మికాంతరెడ్డి, డీఎస్‌డీఓ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులకు క్రీడదుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లక్ష్మికాంతరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 8నుంచి 10వతేదీ వరకు బాపట్ల జిల్లా మద్దూరులో జరిగే 42వ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా షూటింగ్‌బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్‌నాయుడు, సాయి, వ్యాయామ ఉపాధ్యాయులు మాదవి, దీప్తి, భరత్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులు అభినందిస్తున్న దృశ్యం

# శివ గంగా భవాని అమ్మవారికి విశేష పూజలు

**పాల్గొన్న తొమ్మండ్రు నాగేంద్ర కుమార్ సతీమణి సుప్రజ**

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :**

నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో స్థానిక ముత్యాలపాడు బస్టాండ్ వెళ్ళే మార్గంలో శ్రీ శివ గంగా భవాని ఆలయంలో తొమ్మండ్రు నాగేంద్ర కుమార్ ధర్మపత్ని సుప్రజ గార్ల ఆధ్వర్యములో మహిళలు లలిత పారాయణం మరియు అమ్మవారికి చీరె సారే పెట్టారు. రామలక్ష్మి ఆధ్వర్యములో అమ్మవారికి విశేష పూజలు జరిపించారు.పూజారి కైప వెంకట నరసింహ శాస్త్రి మాట్లాడుతూ శ్రీ గంగా భవాని అమ్మవారు ఎంతో మహిమానిత్వమైన అమ్మవారు అని కోరిన కోరికే తీర్చే ఆదిపరాశక్తి అని చెప్పారు .ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిరి సంపదలను ప్రసాదించే తల్లి శ్రీ గంగా భవాని అమ్మవారు అని తెలిపారు. తొమ్మండ్రు నాగేంద్ర కుమార్, సుప్రజ, తొమ్మండ్రుశ్రీలక్ష్మి, మేకల శ్రీనివాసులు యాదవ్ , రామలక్ష్మి , స్వర్ణలత , సమరసత సేవా ఫౌండేషన్ మహిళ సహ కన్వీనర్ యల్లంపల్లే లక్ష్మి దేవి , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.



# దీపోత్సవం..దివ్యతేజం

(మొదటిపేజి తరువాయి..)

దీపోత్సవం అవుతుంది. కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గరామేశ్వర స్వామి ఆలయ అవరణంలో లక్ష దీపోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కల్లె లక్ష్మీనారాయణ శర్మ, ఆలయ ఈవో ప్రసాద్, చైర్మెన్ చెన్నారెడ్డిలు ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలమాలతో సన్మానించారు. స్వామివారిని వివిధ రకాల పూలతో అలంకరించి పల్లకిలో ఆశీనులను చేసి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా కల్యాణ కట్టకు తీసుకొని వచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కల్లే లక్ష్మినారాయణ శర్మ, కల్లే నరసంహ శర్మ ఆధ్వర్యంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఉమామహేశ్వరమ్మ దంపతుల చేత మహాన్యాస పుర్వాక ఏకాదశ రుద్రాభిషేకం,గణపతి పూజ, స్వామి అమ్మవార్లకు కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం సహస్రనామావళి,కుంకుమార్చనలు చేయిస్తూ..భక్తుల చేత దీపాలు వెలిగించారు. లక్ష దీప కాంతులతో బుగ్గ రామేశ్వర క్షేత్రం విర సిలింది. లాస్య కూచిపూడి నాట్యమండలి, భగవతి కోలాటం వారిచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, కూచిపూడి, శివతాండవం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నూతనంగా ఆలయ నిధులతో రూ. 8.60లక్షలతో నిర్మించిన ఆలయ ముఖ ద్వారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయభారతమ్మ, ప్రభాకర్‌రెడ్డి, రంగనాథ్‌గౌడ్, శివనాగప్రసాద్, సుధాకర్, చంద్ర, వెంక టేశ్వరులు, రాజారెడ్డి, సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







సూర్య



# ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలి



ఫ్లోరోసిస్ వ్యాధి నష్టాలను వివరిస్తున్న దృశ్యం

**గడివేముల, మేజర్‌న్యూస్:** ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలని జిల్లా ఫ్లోరోసిస్ జిల్లా కౌన్సిలెంట్ సుధాకర్‌అన్నారు. శుక్రవారం మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు దస్తగిరమ్మ ఆధ్వర్యంలో ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలెంట్ సుధాకర్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ వ్యాధి రెండు రకాలుగా ఉంటుందని, మొదటిది దంతాలకు సంబంధించి పళ్లమీద అడ్డంగా పసుపు రంగు గీతలు ఏర్పడుతాయని అంతేగాక చాక్‌పీస్ రంగులోకి మారడం గుంటలు గుంటలు ఏర్పడడం, బ్లాక్ లేదా బ్రోన్ కలర్‌లో మచ్చలు ఏర్పడడం, చిగురులు నల్లగా అయిపోయి తిప్పి పళ్లులాగ మారిపోతుందన్నారు. దీనివల్ల తలనొప్పి రావడం, ఇతరులతో కలవక పోవడం, పౌష్టిక ఆహారం తీసుకోలేక పోతుందన్నారు. ఈ కారణాల వల్ల పాఠశాలలకు వెళ్లేవారి సంఖ్య తగ్గుతుందని నిరక్షరాస్యత రేటు పెరిగి జాతీయ ఆర్థికాభివృద్ధి మీద దెబ్బ పడుతుందన్నారు. రెండవది ఎముకలకు సంబంధించిన ఫ్లోరోసిస్ ఇది శరీరంలోని కీళ్లను దెబ్బతీస్తుంది, మెడ, వెన్నముక, చేతిలో భాగాలు గట్టిగా మారి కదలికను కోల్పోతారన్నారు. వాటిని నివారించాలంటే మినరల్ వాటర్‌ను త్రాగడం, క్యాల్షియం, విటమిన్ సి-ఇ, జింక్ ఫుడ్స్‌ను తినాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ సుధాకర్, ఏయన్‌ఎం మౌలాబి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనే సిఎం కావాలి

## వ్యవసాయసలహ మండలి ఛైర్మెన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మెట్టు వెంకటేశ్వరరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వ్యవసాయ సలహమండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిదిలోని పోతుదొడ్డి గ్రామ సచివాలయ పరిధిలో వైకాపా మండల అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డి, గ్రామ సర్పంచ్ రంగమ్మల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు సిఎం కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, మండల వైకాపా అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డిలు ముఖ్య అతిధులుగా హజరైయ్యారు. ఈ సందర్భంగా పోతుదొడ్డి గ్రామం పంచాయితీ పరిధిలోని ప్రతి కుటుంబం ప్రభుత్వం నుండి లబ్దిపొందిన సంక్షేమ పథకాలకు సంబందించి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామం నందు వైయస్‌ఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైకాపా నాయకులు రంగనాయకులు, సుబ్బరాయుడు, కృష్ణమూర్తి, బ్రహ్మనందరెడ్డి, ఓబుళరెడ్డి, గ్రామ ప్రజలు, వైకాపా కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సమక్షంలో పొలాల సర్వేను నిర్వహించండి

## - జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి



సర్వే రికార్డులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**గడివేముల, మేజర్‌న్యూస్:** మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి భూ పంపిణీకి సంబంధించిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులతో మాట్లాడుతూ భూ పంపిణీకి సంబంధించి పంట పొలాలను రైతుల సమక్షంలో సర్వే చేయాలన్నారు. అలాగే 220 కేవి విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూములు ఇచ్చిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తామన్నారు, లేకపోతే సాగు కొరకు వేరేచోట సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎంత పొలం ఇచ్చారో అంతే పొలాన్ని ఇప్పిస్తామన్నారు. మండలంలో రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొర్రపోలూరు గ్రామ సర్పంచ్ మూలింటి మాలిక్ బాష, డీఎస్ఓ వెంకట రమణ, డిప్యూటి తహశీల్దార్ గురునాథ్, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బలిజ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**బనగానపల్లెరూరల్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీకృష్ణ దేవరాయ బలిజ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 2024 నూతన క్యాలండర్‌లను ఆవిష్కరించారు. సంఘం అద్యక్షుడు గోపిశెట్టి వెంకటేశ్వర్లు



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అద్యక్షతన ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శ్రీక్రిష్ణదేవరాయ బలిజ సంఘం కులదీపకుడైన శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహం ఏర్పాటుకు పెట్రోల్‌బంకు కూడలి నందు ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించారని తెలిపారు. ఈ విగ్రహం ఏర్పాటుకు సంఘీయులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అవుకు బలిజ సంఘం అద్యక్షుడు దొంగతల రమణ, బనగానపల్లె మండల అద్యక్షులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరవ అద్యక్షుడు రామసుబ్బయ్య, పలుకూరు నీలి రమేష్ , నీలి శ్రీనివాసులు, రామసుబ్బారెడ్డి, రాజశేఖర్, సాధుకొట్టం శీను, మనోహర్, గోవిందిన్నె సుంకిరెడ్డి, చెరువుపల్లె సూర్యనారాయణ, యాగంటి శ్రీను, జోలాపురం నాగార్జున రెడ్డి, రామదాసురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# లైంగిక వేధింపులు భరించలేక చంపేశాడు

## - హత్యకేసులో ముద్దాయి అరెస్టు, రిమాండు



ముద్దాయిని అరెస్టుచేసిన పోలీసులు

**కోసిగి, మేజర్‌న్యూస్:** తన కుటుంబంలో మహిళలను లైంగికంగా వేదిస్తూ వెంటపడుతూ తనను రెచ్చగొట్టే వాక్యాలు చేయడం వల్లే మృతుడు నాగరాజును హంతకుడు చాప నాగిరెడ్డి అలియాస్ నాగరాజు అనే యువకుడు చంపివేయడం జరిగిందని సిఐ ఎర్రిషావలి తెలిపారు. శుక్రవారం కోసిగిలో సిఐ కార్యాలయంలో హత్యచేసిన ముద్దాయిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. కోసిగి గ్రామానికి చెందిన జిల్లెడాకుల నాగరాజు అనే యువకుడిని నవంబర్30 తేదీన హత్యచేయడం తెలిసిందే. హత్యజరిగి వారంరోజులు వరకు హంతకులు కొరకు పోలీసులు విచారణ చేపట్టారు. అయితే విచారణలో మృతిచెందిన నాగరాజు ఇంటి ఎదురుగా ఉన్న చాప నాగిరెడ్డి అలియాస్ నాగరాజు అనే యువకుడిపై అనుమానాలు రావడంతో ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో జిల్లెడాకుల నాగరాజును నేనే వేటకొడవలితో నరికి చంపినట్లు ముద్దాయి చాపనాగిరెడ్డి అలియాస్ చాపనాగరాజు నేరం ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. ఇంట్లో తన మహిళలను లైంగికంగా వేదిస్తూ వెంటపడుతూ ఇబ్బందులకు గురిచేయడం జరుగుతూ ఉండేదన్నారు. దీనితోపాటు తనను రెచ్చకొట్టే వ్యాఖ్యలను, అనరాని మాటలతో రెచ్చగొడ్డడం వల్లే జిల్లెడాకుల నాగరాజును చంపేసినట్లు హంతకుడు తెలిపారన్నారు. జిల్లా యస్‌పి, డియస్‌పి ఆదేశాల మేరకు ముద్దాయిని అరెస్టుచేసి రిమాండుకు తరలించడం జరుతుందన్నారు. హత్యకేసును కోసిగి, కౌతాళం, పెద్దకడుబూరు యస్‌ఐలు, సిబ్బంది చాకచక్యంతో ముద్దాయిలను పటుటకోవడం జరిగిందని తెలిపారు. జిల్లెడాకుల నాగరాజును హత్యచేసే సమయంలో చాప నాగిరెడ్డి అలియాస్ చాపనాగరాజు ఒక్కడే వేటకొడవలితో దాడిచేసి హత్యచేయడం చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ హత్యవెనుక ఒక వ్యక్తి హత్యచేయడానికి అవకాశం లేదని ముగ్గురు లేక నలుగురు హత్యచేసి ఉంటారని గ్రామస్తులు అనుమానాలను వ్యక్తంచేస్తున్నారు.

# ఆటో బోల్తా... వ్యక్తి మృతి



మృతిచెందిన ఎలీషా

**గడివేముల, మేజర్‌న్యూస్:** మండలంలోని బిలకలగూడూరు గ్రామానికి చెందిన మరికొందరు కలిసి అదే గ్రామానికి చెందిన కాటిపోగు రాజు ఆటోలో గౌండాపని నిమిత్తం మునగాల గ్రామానికి శుక్రవారం ఉదయం వెళ్తుండగా గ్రంధివేముల గ్రామం వద్ద డ్రైవర్ కాటిపోగు రాజు అతి వేగంతో, అజాగ్రత్తతో ఆటో నడుపుతూ స్పీడు బ్రేకర్‌వద్ద స్పీడును కంట్రోల్ చేసుకోలేక బ్రేక్ వేయడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఎలీషాకు రక్త గాయాలై చనిపోయాడని మృతుని అల్లుడు పవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీటి వెంకట సుబయ్య తెలిపారు.

# మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ



క్షతగాత్రులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లె మేజర్,న్యూస్:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మరోసారి తాను మానవత్వం గల మనిషినని నిరూపించు కున్నాడు. శుక్రవారంనాడు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి గుత్తి నుంచి బనగానపల్లెకు వస్తున్న మార్గంలో జోలాపురంమెట్ట సమీపంలో ఎదురెదురుగా వస్తున్న కార్లు ఢీకొనడంతో వారికి గాయాలు కాగా వారిని పరామర్శించి క్షతగాత్రులను తన సొంత వాహనంలో బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## ఉన్నత పాఠశాలలో ఓ విద్యార్థి మేలుకో

# భవిష్యత్తును కాపాడుకో కార్యక్రమం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓ విద్యార్థి మేలుకో భవిష్యత్తును కాపాడుకో అనే కార్యాక్రమం శుక్రవారం టీడీపీ తాలూకా ఇన్‌చార్జీ కోట్ల సుజాతమ్మ,టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యాక్రమానికి ముఖ్య అథితులుగా హజరైన టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య,సీనియర్ నాయకుడు చిన్నహ్యాట శేషగిరి మాట్లాడారు. అధికారంలోకి జగన్ ప్రభుత్వం వచ్చిన తరవాత విద్యార్థుల భవిష్యత్తు నిర్వీర్యం అయిందన్నారు. పాఠశాలలను ప్రయోగ శాలలుగా మార్చి విద్యార్థుల భవిష్యత్తులతో ఆటలు ఆడుతున్నారన్నారు.విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని చదువుకున్నా వారికి ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 120 మందికి పైగా నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని చెప్పారు. ఇదంతా జగన్ ప్రభుత్వం వచ్చిన తరవాత జరిగిందని చెప్పారు.రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కుతో ప్రభుత్వానికి గుణపాఠం నేర్పి మంచి నాయకున్ని, ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యాక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు నాగరాజు,ఆలూరు తాలుకా అధ్యక్షుడు తలారి సిద్దప్ప,టీడీపీ యువ నాయకుడు తిక్కస్వామి, మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఆదం, మోయిన్,టిఎన్ఎస్ఎఫ్ మండల కార్యాద ర్శులు మల్లికార్జున, సురేశ్ శేట్టి, కార్తీక్, బాస్కర్, మంజునాథ్, రారావి సిద్దూ, వెంకటేశ్ పాల్గొన్నారు.




కార్యాక్రమంలో మాట్లాడుతున్న చిన్నహ్యాట శేషగిరి

### పేద ప్రజలు సంతోషంగా ఉండాలంటే

# జగనే మళ్లీ సీఎం కావాలి

**నంద్యాల, మేజర్‌న్యూస్:** పేద ప్రజలు సంతోషంగా ఉండాలంటే జగన్ ఎమ్మెల్యే సీఎం కావాలని మండల పార్టీ అధ్యక్షులు శ్రీరెడ్డి చెన్నారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సోమయాజుల పల్లె గ్రామంలో జగనే మళ్లీ ఎందుకు సీఎం కావాలి కార్యక్రమం ఈఓఆర్‌డి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి సచివాలయాల జేఏసీ కన్వీనర్‌లోటర్ బాషా మాట్లాడుతూ పాఠశాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి బడుగు, బలహీన, పేద వర్గాల పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు సీఎం జగన్ బంగారు బాటలు వేస్తున్నారని సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రతి ఒక్కరికీ డైరెక్టుగా మీ అకౌంట్‌లోనే డబ్బులు జమ చేస్తూ పేదలను లక్షాధికారులను చేయాలన్న ఉద్దేశ్యంతో పేదవాడి మొహంలో చిరునవ్వు చూడాలని తపించే నాయకుడు జగనన్న అని జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి పేదవాడు సంతోషంగా ఉన్నారని అందుకే జాగ్రత్తగా ఆలోచించి జగనన్నను మళ్లీ గెలిపించుకుందామని చంద్రబాబు లాంటి వ్యక్తి మాటలు నమ్మితే మనమంతా నట్టేట మునిగినట్లేనని మనకు కావలసింది, మనకు అవసరమైనది జగనన్న పాలనని ప్రజలకు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ తెలియజేశారు. ముందుగా సచివాలయంలో సంక్షేమ బ్యానర్లు ఆవిష్కరించారు. అనంతరం వైయస్ఆర్‌సీపి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయమ్మ, పంచాయితి సెక్రటరీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపి నాయకులు మధన్, కృష్ణారెడ్డి, వెంకట రెడ్డి, తిరుపాలు, మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం



వైయస్ఆర్‌సీపి పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

## బాధిత కుటుంబానికి వైయస్సార్ బీమా పథకం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం అండగా ఉంటుందని 29వ వార్డులోని సచివాలయ హుస్సేన్ అల్లం భాష, పిడి భాష,అన్నారు. శరీన నగర్ 29వ వార్డు 72వ సచివాలయ పరిధిలోని చాకలి రామకృష్ణ మృతి చెందాడు ఈయనకు వైయస్సార్ బీమా ఉండటంతో తక్షణ సహాయం కింద మృతుడి తల్లి చాకలి గోవిందమ్మ సచివాలయ కన్వీనర్లు అల్లం భాష, పిడి భాష, చేతులు మీదుగా శుక్రవారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. వారు మాట్లాడుతూ బీమా కింద వచ్చే సొమ్ము త్వరగా వచ్చేలా చూస్తామన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రెటరీ రాహుల్, వాలంటరీ పాల్గొన్నారు.



## బిల్లలాపురం మత్స్యకార కుటుంబాలు వైసీపీలో చేరిక



బిల్లలాపురం గ్రామస్తులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలం బిల్లలాపురం గ్రామం హరిజన మత్స్యకార సంఘానికి చెందిన 30కుటుంబాలు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సిద్దం శివరాం, సుబ్బయ్య ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైయస్సార్‌సీపీలో చేరడం జరిగింది. వీరికి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి వైయస్సార్‌సీపీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. వైయస్సార్‌సీపీ కుటుంబంలో చేరడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీకి వీరవిధేయులైన వీరు వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు మెచ్చి పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుంచి మీ సమస్య తన సమస్యగా గుర్తించి పరిష్కరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ దిబ్బన్న, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, బండి చిన్న ఓబులేసు, లక్ష్మీనారాయణ, ఓబయ్య, రాజశేఖర్, పుష్పరాజ్, స్వామిదాస్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాల మేరకు పనులు ప్రారంభం

**దేవనకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మండల పరిధిలోని కుంకనూరు గ్రామంలోని యస్‌సి కాలనీలో సిసి రోడ్లు,కాలువ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు సచివాలయ కన్వీనర్ మల్లిఖార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ గత రెడు నెలల క్రితం గ్రామంలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామ పరిస్థితుల గురించి యస్‌సి కాలనీ వాసులు మంత్రి జయరాంకు విన్నవించారని కాబట్టి నాడు ఇచ్చిన హామీలో బాగంగానే నేడు అధికారుల ఆదేశాల మేరకు ఇంజనీర్ అసిస్టెంట్ సుమయ గ్రామంలో పనులు ప్రారంభించేందుకు కొలతలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా జగనన్న పాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గిత్త పరమేశ్,రామప్ప,తలారి రంగన్న,చిన్న వెంకన్న,జగదీష్,కిశోర్, రాముడు,రామంజిని తదితరులు పాల్గొన్నారు.



కొలతలు తీసుకుంటున్న ఇంజనీర్ అసిస్టెంట్ సుమయ

## మేయర్ కప్ పోటీలలో డోన్ విద్యార్థుల విజయకేతనం

**డోన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 3వ తేది కర్నూలు నగరంలోని దేవి ఫంక్షన్ హాల్ నందు ఏబి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ సౌత్ ఇండియా కరాటే పోటీలలో డోన్ పట్టణానికి చెందిన నారాయణ విద్యా సంస్థ విద్యార్థులు కరాటే విభాగంలో కటా, కుమితిల నందు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక నారాయణ స్కూల్ నందు విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ అభినందన సభ యందు కరాటే నందు కటా, కుమితి నందు మోక్షిత్, ఆనంద్‌రెడ్డి, అసిఫా, చరణ్‌తేజ్, శ్రీనిత్యలు బంగారు, సిల్వర్, బ్రాంచ్ పతకాలు సాధించారు. విద్యార్థులను, ఉత్తమ శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ రమణలను స్కూల్ అకాడమిక్ డీన్ రఫీ, ఉపాధ్యాయులు ఈరన్నలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### ఓట్ల తొలగింపు, చేర్పులకు

## కేవలం ఒక వ్యక్తికి ఐదు దరఖాస్తులకే అవకాశం

### దొంగఓట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకున్నాం
### డోన్ ఆర్‌డిఓ వెంకట్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ఓట్లు నమోదు చేయాలన్నా, మార్పులు, చేర్పులు చేసుకోవాలన్నా కేవలం ఒక వ్యక్తి ఐదు దరఖాస్తుల వరకు అవకాశం ఉంటుందని, ఇది షరతు ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని, అలా కాదని ఎవ్వరైనా బూత్‌లెవల్ అధికారులను, సిబ్బందిని ప్రలోభాలకు గురిచేస్తే అటువంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని, ఓటరు జాబితా తయారు చేయడంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, ఎక్కడా కూడా డబుల్ ఎంట్రీలకు తావివ్వకుండా చర్యలు తీసుకున్నామని డోన్ ఆర్‌డిఓ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్యాపిలి తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ఓటరు జాబితా ప్రక్రియ గురించి, ఓటరు నమోదు గురించి తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, డిప్యూటి తహశిల్దార్ మారుతీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడానికి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి ఈనెల 9వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



ఓటరు జాబితాను పరిశీలిస్తున్న డోన్ ఆర్‌డిఓ వెంకట్‌రెడ్డి

### పేద ప్రజలు సంతోషంగా ఉండాలంటే

## జగన్ మళ్లీ సీఎం కావాలి



జెండావిష్కరిస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** పేద ప్రజలు సంతోషంగా ఉండాలంటే జగన్ ఎమ్మెల్యే సీఎం కావాలని మండల పార్టీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీరెడ్డి చెన్నారెడ్డి అన్నారు.. శుక్రవారం మండల పరిధిలోని సోయమాజులపల్లె గ్రామంలో జగనే మళ్లీ ఎందుకు సీఎం కావాలని ఈవోఆర్డీవో సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి, సచివాలయాల జేఏసీ కన్వీనర్ లోటరీబాష మాట్లాడుతూ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకవచ్చి బడుగు, బలహీన పేద వర్గాల పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు సీఎం జగన్ బంగారు బాటలు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయమ్మ, పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, వాలంటీర్లు, మదన్ క్రిష్ణారెడ్డి, వెంకటరెడ్డి, తిరుపాలు, మహేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## పదేళ్ల బాలుడికి ప్రాణాంతక స్థాయి డెంగ్యూ జ్వరం

### పలు అవయవాల వైఫల్యం.. పడిపోయిన బీపీ
### సైటోకైన్ స్టోర్మ్‌తో దెబ్బతిన్న గుండె పనితీరు
### కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో విజయవంతంగా చికిత్స



**కర్నూలు, మేజర్ న్యూస్ :** ఇటీవలి కాలంలో డెంగ్యూ తీవ్రస్థాయిలో కొత్త తరహాలో విజృంభిస్తోంది. చిన్నపిల్లల్లోనూ దాని దుష్ప్రభావాలు అత్యంత ఎక్కువగా ఉంటున్నాయి. గతంలో కొవిడ్ సమయంలో చూసిన తరహాలో సైటోకైన్ స్టోర్మ్ లాంటివీ ఇప్పుడు డెంగ్యూలో కనిపించడం ఆందోళనకర పరిణామం. డెంగ్యూ సోకి.. ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన పదేళ్ల బాలుడికి కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో విజయవంతంగా చికిత్స చేసి, అతడి ప్రాణాలు కాపాడారు. ఈ చికిత్సలకు నేతృత్వం వహించిన కన్సల్టెంట్ పీడియాట్రీషియన్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ జి.నవీన్ రెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. “ఎర్రగుంట్లకు చెందిన పదేళ్ల లక్ష్మీగణేష్ తండ్రి సిమెంటు కర్మాగారంలో పనిచేస్తారు. గణేష్‌కు డెంగ్యూ జ్వరం రావడంతో బయట వేరే ఆస్పత్రిలో చికిత్సకు అడ్మిట్ చేసారు. కానీ రెండో రోజుకల్లా డెంగ్యూ తీవ్రత పెరిగింది. దాంతో మూడోరోజు బాలుడిని కర్నూలులోని కిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అతడికి బీపీ చాలా తక్కువకు పడిపోవటంతో అతన్ని పీఐసీయూలో చేర్చుకుని దాన్ని తగిన స్థాయిలో ఉంచేందుకు చాలా లీటర్ల సెలైన్, ఆల్బుమిన్ వాడాల్సి వచ్చింది. సాధారణంగా మనుషుల రక్తంలో 50% నీరు ఉంటుంది. గుండె సాయంతో రక్తనాళాల్లో రక్తం ప్రవహిస్తుంది. కానీ డెంగ్యూ వచ్చినప్పుడు రక్తనాళాల్లోంచి నీరు లీక్ అవుతుంది. అందువల్ల రక్తపోటు (బీపీ) పడిపోతుంది. లీకైన నీరు ఊపిరితిత్తుల్లో చేరి.. ఊపిరి అందడం కష్టమవుతుంది. ఉదరంలో చేరి ఉదరం వాపు వస్తుంది, మూత్రపిండాల మీద ఒత్తిడి పెరిగి, అవి పాడవుతాయి. లక్ష్మీగణేష్ విషయంలో ఈ లీకేజి బాగా తీవ్రంగా ఉండటంతో బీపీ బాగా పడిపోయింది. అలాగే లీక్ అయిన నీరు ఊపిరితిత్తుల్లో చేరడం వల్ల ఆయాసం పెరిగి ఊపిరి అందలేదు, అందువల్ల వెంటనే మెకానికల్ వెంటిలేటెర్ అమర్చాల్సి వచ్చింది. వీటితో పాటు అతనికి కాలేయం(లివర్) బాగా దెబ్బతినింది, అమ్మోనియా స్థాయి చాలా ఎక్కువగా పెరిగిపోయింది, అలాగే రక్తం గడ్డకట్టడం తగ్గిపోయి నోట్లో మరియు ముక్కులో నుండి రక్తం కారింది, గుండె పనితీరు దెబ్బతింది. సైటోకైన్స్ స్టోర్మ్ కారణంగా ఈ సమయస్యలు తలెత్తుతాయి. ఒక అవయవం కంటే ఎక్కువగా దెబ్బతింటే దాన్ని (మల్టీ ఆర్గాన్ డిస్ఫంక్షన్ సింద్రోమ్) అని అంటారు. రక్త పరీక్షలలో లాక్టేట్, ఫెర్రిటిన్, క్రియాటినిన్, ప్రాణాంతకమైన మెటబాలిక్ యాసిడోసిస్ ఉన్నట్టు తెలిసిందని అన్నారు. ప్రస్తుతం అన్ని రకాల వ్యాధులు తీవ్రంగా వస్తుండటం, దీర్ఘకాలం పాటు ఐసీయూలో ఉంచి చికిత్సలు చేయాల్సి వస్తుండటంతో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వైద్యబీమా చేయించుకోవడం చాలా అవసరం అని ఆయన సూచించారు.

## న్యాయవాదుల 5వ రోజు నిరసన



**కర్నూల్ లీగల్ మేజర్ న్యూస్ :** ప్రజా వ్యతిరేక చట్టమును వెంటనే రద్దు చేయాలని కర్నూల్ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేయాలని శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కోర్టు కోర్టు విధులు బహిష్కరించి జిల్లా కోర్టు నుంచి జిల్లా పరిషత్ వరకు బైక్ ర్యాలీ చేశారు. గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నిరసన తెలిపారు. అక్కడినుండి కలెక్టరేట్ సి క్యాంపు నంద్యాల చెక్ పోస్ట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అధ్యక్షులు కార్యదర్శి నాగభూషణ్ నాయుడు, చక్రపాణి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రజలకు త్రీవ అన్యాయం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ చట్టం మీద కరపత్రాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో బార్ వైస్ ప్రెసిడెంట్ షాబుద్దీన్, గోరంట్ల నాయుడు, నాగ ముని, మహబూబ్ బాషా, చంద్రుడు, రవికాంత్ ప్రసాద్, ఖాదర్, విజయ్ సింహ,నారాయణా, చక్రనాయక్, రవి,టిప్పు సుల్తాన్,తదితరులున్యాయవాదులు పాల్గొన్నారు.

## ఉన్నతి ద్వారా జీవన ప్రమాణాలు పెంచుకోవాలి

### ఐదుగురు లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాలు

### ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కల్లూరు మేజర్ న్యూస్ :** ఉన్నతి ఎస్సీ సబ్ ప్లాన్ వడ్డీలేని రుణంతో కుటుంబ జీవన ప్రమాణాలను పెంచుకోవాలని రాంభూపాల్ రెడ్డి అన్నారు. 2023-24 కు పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు మండలంలోని 5 మంది లబ్ధిదారులకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఒక్కొక్కరికి దాదాపు 3 లక్షల మేర రుణాలను అందించారు రాష్ట్ర ప్రభుత్వం.ప్రభుత్వం అందించిన రుణాల ద్వారా తీసుకున్న ఆటోలను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి,పెద్ద టేకురు ఎంపీటీసీ మునిస్వామి, హనుమంతు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**కల్లూరు, మేజర్‌న్యూస్:** టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి దంపతుల వివాహ వార్షికత్సవ వేడుకలు వారి స్వగృహంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఉలిందకొండ టిడిపి నాయకులు ఇ వి రమణ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పూలమాలతో సత్కరించి భారీ కేకు కట్ చేసి గౌరు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలిందకొండ టిడిపి నాయకులు ఇ వి రమణ నాయకులు మాదేశ్, మహేష్ గౌడ్ ధనుంజయ బొల్లవరం కోళ్ల రాజేంద్రప్రసాద్ గౌడ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలనను తరిమేద్దాం

### 37వ వార్డులో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

### మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**కల్లూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన కొనసాగు తుందని రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా తరివేద్దామని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. పాణ్య%శీ% నియోజ కవర్గం కల్లూరు అర్బన్ 37 వ వార్డ్ ఆంజనేయ స్వామి గుడి నుండి ఇంటింటి ప్రచారం లో భాగంగా మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, కాలని లో ఇంటింటికీ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ,37 వ వార్డ్ ఇంచార్జి కృష్ణ వెనమ్మ,కల్లూరు మాజీ ఎంపీపీ వాకిటి మాధవి,వార్డ్ క్లస్టర్ ఇంచార్జి జనార్ధన్ ఆచారి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్,బెస్త సాధికార కమిటీ సుభాష్ చంద్రబోస్, అర్బన్ నాయకులు మాదేష్, ధనుంజయ, నాగేశ్వరరావు,కోట్ల తిమ్మా రెడ్డి,వార్డ్ నాయకులు సోమన్న,గాంధీ,మదు, గోసన్న పాల్గొన్నారు

## భూ రీ సర్వేలు మా గ్రామంలో చేయకండి..

**హాలహర్వి, మేజర్‌న్యూస్‌:** హాలహర్వి మండలంలోని బిలేహాల్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ రీ సర్వేలను గ్రామస్థులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా శుక్రవారం గ్రామంలో ఆర్డీఓ రామలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ ప్రజలు భూ రీ సర్వే వల్ల తమ భూములను కోల్పోయే ప్రమాదం ఉందని అందునా రీ సర్వేలో తప్పులు తడకగా ఉన్నట్లు ఇది వరకు రీ సర్వే నిర్వహించిన గ్రామాలలో రైతులు తెలుపుతున్నారని దీనివల్ల గ్రామంలో గొడవలు పడే ప్రమాదం ఉందని అన్నారు. ఇది వరకు బిలేహాల్ గ్రామ వేదావతి రిజర్వాయర్ ఏర్పాటుకు అధికారులు సర్వే చేశారని దీనిపై కొందరు కోర్టుకు వెళ్లారని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మల్లికార్జున స్వామి,ఎస్సై నాగేంద్ర, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న టిడిపి నాయకులు కొప్పరపు రవిప్రసాద్

### -అనారోగ్యంతో బాధపడుతున్న లతీష్‌కు ఆర్థిక సహాయం



లతీఫ్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్న టిడిపి నాయకులు కొప్పరపు రవిప్రసాద్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రార్థించే పెదవుల కన్న సాయం చేసే చేతులు మిన్నా అని, అనారోగ్యంతో దయనీయ స్థితిలో ఉన్నపెయింటర్ లతీఫ్‌కు టిడిపి నాయకులు కొప్పరపు రవిప్రసాద్ తనవంతు సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నేటిక ఆధునిక ప్రపంచంలో ఎదుటి వ్యక్తిని పలకరించేందుకు కూడా సమయం లేక బిజి బిజి జీవితాన్ని గ డుపుతున్న తరుణంలో ఆపదలో ఉన్న వారికి తానున్నానంటూ కొప్పరపు రవిప్రసాద్ చేయూతనందించం పట్ల పలువురు అభినందిస్తు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రవిని స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తు సమాజ సేవలో భాగస్వాములు కావాలని పలువురు ఆకాంక్షించారు. శుక్రవారం పట్టణంలోని 6వ వార్డుకు చెందిన పెయింట్ లతీఫ్ అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకొని లేవలేని స్థితిలో ఉన్నాడనే విషయాన్ని తెలుసుకున్న టిడిపి నాయకులు కొప్పరపు రవిప్రసాద మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు శ్రీశైలం నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి కుటుంబం ఎన్నో సేవలందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారని అన్నారు. బుడ్డా అంటేనే కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటారని , సేవే పరమావధిగా ప్రజలకు చేయూతనందించిన ఆయన నాయకత్వంలో ఆయన స్ఫూర్తిగా తనవంతు సహాయం అందించానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్న, మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ చర్యలు

### - ఏఓ పవన్‌కుమార్



పురుగు ఉధృతిని గమనిస్తున్న ఏఓ

**వెలుగోడు, మేజర్‌న్యూస్:** మండలంలోని రేగడగూడూరు, వేల్పనూరు గ్రామాలలో శుక్రవారం ఏఓ పవన్‌కుమార్ ఆర్‌బీకే సిబ్బంది జొన్న, మొక్కజొన్న పంటలపై రైతులతో కలిసి కత్తెర పురుగు ఉదృతిని పరిశీలించారు. వీరు మాట్లాడుతూ దీనిపై నివారణ చర్యలు చేపట్టాలని లార్వ పురుగు రెండు, మూడు దశలలో ఆకును తినడడం ప్రారంభిస్తుందని పూర్తిగా ఎదిగిన కత్తెర పురుగులు మొక్క యొక్క ఆకులు తినడం వలన కాండం మాత్రమే మిగులుతుందని అన్నారు. ఒక ఎకరాకు ఐదు లింగాకర్షక బుట్టలను పెట్టి పురుగు తీవ్రతను తగ్గించుకోవచ్చని ఈ బుట్టలను పైరుకు ఒక అడుగు భాగం ఐన అమర్చుకోవాలని 30 రోజుల మొక్కజొన్న పంటలో 10 నుంచి 15 లింగాకర్షక బుట్టలను వాడాలని పంట బాగా పెరిగి పురుగు ఉద్రిక్తతను తగ్గించడానికి నత్రజని 80 నుంచి 96 కిలోలు, భాస్వరం 32 కిలోలు, పొటాషియం 32 కిలోలు ఎకరానికి వాడాలన్నారు. వారం నుండి 10 రోజుల లోపు లింగాకర్షక బుట్టలు వాడాలని ఇమామెక్టిన్ డెన్‌జెట్ 4 గ్రాములు పిచికారి చేయాలని లేకపోతే మొక్కజొన్న సుడులలో పడే విధంగా పిచికారి చేయాలన్నారు. పురుగు తీవ్రతను బట్టి కార్బోసురాన్ 3 నుంచి 5 గుళికల చొప్పున మొక్కకు వేయాలన్నారు. సస్యరక్షణ చర్యలు చేపడితే పంటలు ఆశాజనకంగా దిగుబడి వస్తుందని వారన్నారు. అలాగే బోయరేవుల గ్రామంలో వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రోన్ యొక్క పనితీరును రైతులకు గ్రామ సర్పంచ్ సమక్షంలో చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది లక్ష్మి ప్రసన్న, భవ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

### వాల్మీకులపై అనవసరమైన

## ఆరోపణలు చేస్తే సహించం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** వాల్మీకుల ఎదుగుదల చూడలేక కేవలం వాల్మీకి బోయకులానికి చెందినవాడని నిందలు వేస్తే వాల్మీకులంతా బలం చెప్పాల్సిన రోజు వస్తుందని ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయపులికొండన్న, సహాయ కార్యదర్శి మదన్‌గోపాల్‌లు హెచ్చరించారు. శుక్రవారం వాల్మీకి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కుర్లపల్లి చంద్ర అనే వాల్మీకి బోయపై కేవలం గొర్రెల దొంతనం అంటగట్టి దొంగగా ముద్ర వేస్తున్నారని అతను చదువుకున్నవాడు ఇలాంటి చిన్న పనులు చిల్లర పనులు చేయడన్నారు. ఒకవేళ అతను దొంగతనం చేసి ఉంటే చట్టబద్ధంగా శిక్ష విధించే హక్కు ఉందని నిందలు వేసి సోషల్ మీడియాలో పబ్బం గడుపుకోవాలని చూస్తే మాత్రం వాల్మీకులు నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఏవరైనా మేము ఎవరి జోలికి వెళ్లం మా జోలికి వస్తే ఎవరిని వదలమన్నారు. ఈసమావేశంలో కుమార్, ఈశ్వరయ్య, శ్రీనివాసులు, పట్టణ యూత్ అధ్యక్షులు మహేశ్, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ వైద్యం వద్దు..

## ప్రభుత్వ వైద్యం ముద్దు: డాక్టర్ రాధ



**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం గజ్జహల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి రాధ శుక్రవారం అవగాహన కార్యాక్రమం ఏర్పాటు చేశారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నకిలి వైద్యం వద్దు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం ముద్దు అంటు ఆమే ప్రజలకు తెలియజేశారు.అనుభవం లేని నకిలి వైద్యుల ద్వారా చికిత్సను చెయించుకుని తమ ప్రాణాలను పోగోట్టుకోవద్దు అంటు ప్రజలకు తెలియజేశారు.వైద్యసదుపాయం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే మెరుగైన వైద్య సదుపాయం అందిస్తామన్నారు.ఈ విషయం గ్రామాల వారిగా ప్రజలకు తెలియచేయాలని సిబ్బంది చెప్పారు.ఈ కార్యాక్రమంలో ఎంపిహెచ్ఈఓ ఈరన్న,సూపర్‌వైజర్ ఆంజనేయ,హెల్త్ ఆసిస్టేంట్ నాగరాజు,ఏఎన్ఎంలు,సిబ్బంది పాల్గొన్నారు.

## శిల్పా కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం

### - ఎన్ఎండి ఫరూక్



మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నంద్యాల మండల నాయకులతో క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఇన్‌చార్జి ఎన్ఎం డి ఫరూక్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడేకొద్ది ఈస్ట్ ఇండియా కంపెనీ అయిన శిల్పా రవి, అతని తండ్రి శిల్పామోహన్‌రెడ్డి కుటిల రాజకీయాలు చేస్తారని వాటిని గ్రామ నాయకులు పసిగట్టి అప్రమత్తతో ఉండాలని పేర్కొన్నారు. శిల్పా కుటుంబ పాలనను నంద్యాల నుంచి పారద్రోలాలని పిలుపునిచ్చారు. టీడీపీ సానుభూతిపరులు ఓటు హక్కు ఉందోలేదో చూడాల్సిన బాధ్యత క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లదేనని దిశ నిర్దేశం చేశారు. ఇప్పటికే చాలా మంది ఓట్లు అధికార పార్టీ నేతలు తొలగించారని దాదాపు 10వేల దొంగ ఓట్లు ఎక్కించారని దీనిపై ఎన్నికల కమిషన్ దృషి సారించాలన్నారు. ఓటమి భయంతో వైసీపీ పార్టీ అటువంటి రాజకీయాలకు తెరలేపిందన్నారు. నాలుగున్నరేళ్లల్లో పరిపాలనలో జగన్‌పై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టంకట్టి చంద్రబాబునాయుడును చేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఆరు పథకాలు అమలు చేస్తామని హామీనిచ్చారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ బాబన్, న్యాయవాదులు రామచంద్రరావు, తులసీరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్, త్రిలింగేశ్వరరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, చింతల సుబ్బరాయుడు, జనసేన నాయకులు విశ్వనాథ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్లపల్లె వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించిన కోట్ల



వెంకటేశ్వరరెడ్డిని పరామర్శిస్తున్న కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌ః** మండల పరిధిలోని ఎర్రగుంట్లపల్లె గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి అనారోగ్యంతో కర్నూలు నగరంలోని గౌరిగోపాల్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ రైల్వేశాఖసహాయ కేంద్రమంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి శుక్రవారం గౌరిగోపాల్ ఆసుపత్రికి చేరుకొని వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించారు. ఆయనతోపాటు న్యాయవాది భాస్కర్‌రెడ్డి, సీనియర్ డాక్టర్ మాలకొండయ్యలు పరామర్శించారు. అదేవిధంగా చికిత్స పొందుతున్నాడన్న విషయం తెలుసుకున్న డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి గౌరిగోపాల్ ఆసుపత్రికి చేరుకొని ఎర్రగుంట్లపల్లె వెంకటేశ్వరరెడ్డిని పరామర్శించారు.

# బోగస్ ఓట్లను పరిశీలించి తొలగించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పరిధిలో ఉన్న బోగస్ ఓట్లను మరో మారు పరిశీలించి తొలగించాలని కోరుతూ శుక్రవారం వైయస్సార్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్‌కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ టీడీపీ నేతలు తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, బోగస్ ఓట్లను తాము చేర్పిస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. సీఎం జగన్ సూచన మేరకు జిల్లాలో ఓటర్ జాబితా నుంచి బోగస్ ఓట్లను అధికారులు పరిశీలించి తొలగించాలని కోరామన్నారు. పారదర్శకంగా, స్వచ్ఛీకరణ ఓటరు జాబితా తయారు చేయాలని కోరామన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

# శ్రీరాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కర్నూలు జిల్లా జడ్జి శ్రీనివాసరావు

**మంత్రాలయంమేజరున్యూస్‌ః** కర్నూలు జిల్లా జడ్జి శ్రీనివాసరావు శుక్రవారం మంత్రాలయంకు వచ్చారు. మంత్రాలయం వచ్చిన ఆయనకు ఎస్సై వేణుగోపాలరాజు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠానికి చేరుకొన్న ఆయన ముందుగా గ్రామదేవత మాంచాలమ్మ ఆలయంలో అమ్మవారి పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీమఠంలో జగద్గురువులు శ్రీరాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీమఠం అర్చకులు జడ్జికి ఫలమంత్రాక్షితలు అందజేసి ఆశీర్వదించారు.



గ్రామదేవత మాంచాలమ్మ సన్నిధిలో కర్నూలు జిల్లా జడ్జి శ్రీనివాసరావు

# పిల్లలందరూ బడిలోనే ఉండాలి



పిల్లాడిని బడిలో చేర్పించుకుంటున్న ఉపాధ్యాయులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌ః** చదువుకునే పిల్లలందరూ బడిలో ఉండాలని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు హెచ్‌ఎం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాల నందు ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు 100 శాతం జిఈఆర్ సాధించాలని, ఎవ్వరైనా లాంగ్ ఆబ్సెంట్లతో ఉండి, బడికి రాకపోయినా, డ్రాపౌట్స్ అయిన పిల్లల తల్లిదండ్రులను కలిసి బడిలో చేర్పించాలని, 5 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు పిల్లలందరూ బడిలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలకు గత నాలుగు నెలలుగా బడికి రాని పిల్లలను వాలంటీర్లు పిలిచుకొని వచ్చి బడిలో చేర్పించారు. ఆయా వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శివప్రసాద్, వెంకటరమణ, అనంతశ్రీనివాసులు, లక్ష్మయ్య, రవిశేఖర్, బాబు, సుబాన్ సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భానుప్రకాష్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల వెలుగు సీఎం జగనన్న



మహిళ ఇచ్చిన దరఖాస్తును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు నూనెపల్లె లోని హరిజనవాడలో 190వ రోజు మాజీ కౌన్సిలర్ అమృతరాజ్, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి పాల్గొన్నారు. వార్డుల్లో ఉన్న లబ్ధిదారులను ఆప్యాయతతో పలకరిస్తూ వారికి ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటిదగ్గరకే వస్తున్నాయని ప్రజలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ మంచినీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. వాటిని వెంటనే అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని నూనెపల్లె హరిజనవాడలో గడపగడపకు మన ప్రభుత్వ జరిగిందని దాదాపు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తున్నాయని 1వ తేదీ ఉదయం 6గంటలకే పింఛన్ ఇంటి దగ్గరకు రావడంతో వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నాలుగున్నర సంవత్సరాల పాటు ఏమయ్యారని అని ప్రజల కష్టాలు ఏమిటి అని పట్టించుకోకకుండా ఎన్నికలు రావడంతో మళ్ళీ మాయమాటలు చెప్పడానికి ప్రజల వద్దకు వస్తున్నారని వారిని నమ్మాల్సిన అవసరం లేదన్నారు. దాదాపు రెండు సంవత్సరాలు కరోనా కష్టంలో ఏ ఒక్కరోజు కూడా ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన కూడా రాలేదని ఇప్పు డు మాత్రం కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్ల కోసం వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలంటూ మరోసారి వైయస్సార్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, పట్టణ అధ్యక్షులు పున్నా శేషయ్య, జాకీర్ హుశేన్, చెన్నకేశవ రాజ్, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, కౌన్సిలర్స్ కృష్ణమోహన్, శాదిక్‌బాషా, పాల్గొన్నారు.

జబ్బవాపు వ్యాధి

# నివారణకు టీకాలు

**పాములపాడు, మేజర్ న్యూస్ :**

పశువులు జబ్బ వాపు వ్యాధితో ఇబ్బందులు పడుతు న్నాయని వాటికి టీకాలు తప్పనిసరిగా వేయాలని పశు వైద్యాధికారి భాస్కర్ అన్నారు శుక్రవారం బానకచర్ల గ్రామంలో గొంతువాపు జబ్బ వాపు వ్యాధి నివారణకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో 80 గేదెలకు 60 ఆవులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ ప్రసన్నలక్ష్మి మనీష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యులు

# గ్రామాభివృద్ధి అందరి బాధ్యత

-వందశాతం పన్నులు వసూలు చేయాలి



గోనెగండ్లలో గద్వాల కాలనీ లో పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గ్రామాభివృద్ధి గ్రామంలోని ప్రజలు అందరి బాధ్యత అని ఈవోఆర్డి నాగేష్ పంచాయతీ కార్యదర్శి సతీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని గద్వాల వీదిలో పరసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు కాలువలో నిండిన చెత్తను, ముళ్ల పొదలను ట్రాక్టర్, జేసీబీ లతో తొలగించారు. ఈ సందర్భంగా ఈవోఆర్డి నాగేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టాలని అందుకు ఆయా గ్రామాల ప్రజలు కూడా సహకరించాలని కోరారు. అంటు వ్యాదులు ప్రభల కుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయ తీ కార్యాయలం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో ఇంటి పన్నులు, కొళాయి పన్ను, దుఖానాల పన్నులు వంద శాతం వసూళ్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే గతంలో పెండింగ్ లోఉన్న గుత్తలు కూడా వసూళ్లు చేయాలన్నారు. గ్రామంలో 4320 గృహాలు ఉన్నాయని తెలిపారు. పన్నులు పూర్తి గా వసూళ్లు చేస్తేనే గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలు ఉంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగ్బాషా, అనిల్, సుబాన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం , సిలిండర్లు పట్టివేత

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి నుండి అక్రమంగా తరలిస్తున్న 112 బస్తాల రేషన్ బియ్యం ను, అనుమతులు లేకుండా ఆరు గ్యాస్ సిలిండర్ లను ఇంటలిజెన్స్ సీఐ సునీల్ కుమార్ శుక్రవారం పట్టుకున్నారు. సమాచారం మేరకు దస్తగిరికి చెందిన 11 బస్తాలను చాగలమర్రి నుండి జమ్మలమడుగు కు మినీ లారీని షో ద చేయగా రేషన్ బియ్యం ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఇంటికి వాడుతున్న గ్యాస్ సిలిండర్లను డాబాలలో వినియోగిస్తుండగా మిర్చి డాబాలో నాలుగు సిలిండర్లు, ఎస్ కే ఆర్ డాబా లో రెండు సిలిండలను స్విచ్ చేయడం జరిగింది. పట్టుబడిన బియ్యమును గ్యాస్ సిలిండలను సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పచెప్పడం జరిగింది. పట్టుబడ్డ రేషన్ బియ్యం 51 క్వింటాల్ గా ఉన్నట్లు ఎస్సై రమణయ్య తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు ఆయన తెలిపారు.

# జీవో నెం.512 ను రద్దు చేయాలి




న్యాయవాదులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 512 వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక కోర్టు ఆవరణంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేసిన అనంతరం సీనియర్ న్యాయవాదులు శ్రీనాథరెడ్డి, రమణయ్యలు మాట్లాడుతూ ఈ జీవోతో భూముల హక్కుల పై ఏదైనా తప్పులు జరిగితే హక్కుదారులు న్యాయస్థానంలో పోరాడే అవకాశం కోల్పోతారని ప్రభుత్వం నియమించిన మండల స్థాయి అధికారి విచక్షణాధికారంతోనే భూమి హక్కుల బదలాయింపు ఆన్లైన్లో ఎక్కించడం జరుగుతాయన్నారు. బాధిత భూ యజమానుల ప్రాథమిక హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మురళీధర్ గౌడ్, షద్రక్, సుబ్బరామిరెడ్డి,గోపాల్‌రెడ్డి,సరిత, వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, జనరల్ సెక్రటరీ అంబటి గోపాల్ రెడ్డి, రామచంద్ర యాదవ్, రామిరెడ్డి, నేరెళ్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రలో భక్తులు పాల్గొని జయప్రదం చేయండి

అయ్యప్పస్వామి ఆలయ కమిటీ సభ్యులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌ః** గ్రామాభివృద్ధి కొరకు, మండల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో, పంట పొలాల్లో గంగమ్మతల్లి ఎల్లప్పుడు నిండుగా ఉండి రైతుల కళ్ళలో ఆందనబాష్పాలా ఆవిరి కాకూడదనే ఆశతో, వ్యాపారాలు సమృద్ధిగా జరిగి ఎలాంటి విపత్తులు రాకూడదనే ఆశయంతో ఈనెల 11వ తేదిన పట్టణ సమీపంలోని జర్నలిస్టు కాలనీ లో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయం నుండి ఉదయం 7:00 గంటలకు మండల కేంద్రానికి సమీపంలో వెలసిన శ్రీకామేశ్వరిసహిత బ్రహ్మగుండేశ్వర క్షేత్రం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని, కావున ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని అయ్యప్పస్వామి కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాలోని ఆత్మకూరులో ఉన్న శ్రీ నవనంది ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శుక్రవారం జోడో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని అందులో పెద్దకడుబూరు మండలం. కల్లుకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రానికి ఎంపిక కావడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉశేనప్ప. పిఇటి టీచర్ దుబ్బన్న విలేకరులకు తెలిపారు. అలాగే సబ్ జూనియర్ ఆటల పోటీల్లో ఆదే పాఠశాలకు చెందిన మరో ఇద్దరు కిషోర్. ఈడిగ హల్వీ వీరేంద్ర అనేవిద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు.

# పోషకాహారం వలన పిల్లల శారీరక,మానసిక ఎదుగుదల

**శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మెన్ సుధాకర్**
**పోషక విలువలు వాటి ఆవశ్యకత పై అవగాహన పోటీ**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** శుక్రవారం పట్టణములోని బాలాజి కాంప్లెక్స్‌లో ఉన్న శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాటశాలలో పోషక విలువలు వాటి ఆవశ్యకత గురించి విద్యార్థుల తల్లి తండ్రులకు పోషకాహార విలువల గురించి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నిర్వాహణాధికారులుగా పాఠశాల కరెస్పాండెంట్ సుధాకర్ మరియు ముఖ్య అతిథులుగా న్యూట్రిషనిష్టు కృష్ణ చైతన్య మరియు దివ్య కృష్ణ హాజరయ్యారు. విద్యార్థుల తల్లులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల పిండి వంటలను రుచి చూశారు. వాటి తయారి విధానాలు, వాటిలోని పోషక విలువలు, న్యూట్రియంట్స్, విటమిన్స్ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి స్కూల్ చైర్మెన్ సుధాకర్ చేతుల మీదుగా కానుకలు బహుకరించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మెన్ సుధాకర్ న్యూట్రిషనిష్టు కృష్ణ చైతన్య మరియు దివ్య కృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వడం ద్వారా పిల్లలు వేగంగా ఎదుగుతారని పోషకాహారం మెదడును సానుకూలంగా ప్రభావితం చేస్తుందన్నారు. తద్వారా పిల్లల అభ్యాసం, జ్ఞాపకశక్తి, శ్రద్ధ, ప్రవర్తనను మెరుగుపరచడంలో సహాయపడుతుందని. సంపూర్ణ, ఆరోగ్యకరమైన ఆహారంలో ఖనిజాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయన్నారు. ఇవి మెదడుకు మంచి పోషకాలను అందించి.. ఒత్తిడి, ఆందోళనను తొలగిస్తాయని ఈ కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లల ఎదుగుదలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆహారం తప్పక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా పిల్లల మానసిక ఎదుగుదలకు మంచి ఆహారాలు ఇవ్వాలన్నారు. ముఖ్య అతిథులు పోషక ఆహారాలను గురించి మరిన్ని సలహాలు, సూచనలతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కార్తీక కడ సోమవారానికి భారీగా ఏర్పాట్లు

- **సుమారు లక్ష మందికి అన్నదానం**
- **రేలారే, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు**
- **ఇంజేటి రంగేశ్వర రెడ్డి**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో వకులా నది ఒడ్డున వెలసినకాశింతల క్షేత్రం లోని కాశివిశ్వేశ్వర స్వామి కాశీకి ప్రతిరూపముగా కోరిన కోరికలు తీర్చేస్వామిగా ప్రసిద్ధి కెక్కారు. క్షేత్రం ఎదుట వకుళనది గలగల పారుతుండగా భక్తులు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ స్వామిని దర్శించుకుంటున్నారు. ప్రతి ఏటా కార్తిక కడ సోమవారం రోజున భక్తులతో క్షేత్రం పోటెత్తుతోంది. ఆలయానికి ఎదురుగా ఉండే వనంలో గత 31 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భారీగా తరలివచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఆళ్లగడ్డ డిఎస్పి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో అర్బన్ సీఐ రమేష్ బాబు, ఎస్సై వెంకట రెడ్డిలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

**లక్ష మందికి అన్నదానం :** కార్తీక కడ సోమవారం సందర్భంగా క్షేత్రానికి ఎదురుగా ఉన్న వనంలో ఈనెల 11న వనభోజనానికి హాజరయ్యే భక్తుల కొరకు ప్రత్యేక ఏర్పాటుచేసినట్లు మహాలక్ష్మి సంస్థల అధినేత ఇంజేటి రంగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు లక్ష మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించాలని నిర్ణయించామన్నారు. గత 31 సంవత్సరాల నుంచి భగవంతుడు భక్తులకు అన్నప్రసాదాన్ని అందించే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భక్తులకు వినోదాన్ని అందించేందుకు గతంలోలాగే రేలారే, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ కాశీ విశ్వేశ్వర స్వామి దర్శించి ఎదురుగా ఉన్న వనములో అన్నప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.

# ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం..ఎంపీడీవో గోపికృష్ణ

**పాములపాడు,మేజర్‌న్యూస్ :** విద్యార్థులను,యువకులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో నిర్వహించనున్న క్రీడాపోటీలను సమన్వయంతో విజయవంతం చేద్దామని ఎంపీడీఓ గోపికృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం పాములపాడు ఏఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని 120 మంది వాలంటీలకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన కల్పించారు. పోటీల్లో భాగంగా వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో గేమ్స్‌కు అర్హులను ఆన్లైన్లో నమోదు చేయించాలన్నారు ఈ సందర్భంగాఎంపీడీవో మాట్లాడుతూఆడుదాం ఆంధ్ర పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ కలిగిన క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. 15 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు వారందరినీ క్రీడల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం సాధించడం, సంతోషాన్ని పంచుకోవడం సాధ్యమవుతుందన్నారు. క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఈ నెల 15 నుంచి జరిగే ఆటల పోటీ



ల్లో మండల స్థాయిలో అందరూ పాల్గొని నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పాల్గొనేలా చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి టు సుభాషిని దేవి ఎంఎల్ఓ మల్లికార్జున కోఆర్డినేటర్ రాజశేఖర్ నాగరాజు వ్యాయామ ఉపాధ్యాయులు సుమలత, సాయి కృష్ణ, శ్రీనివాసులు, 11 గ్రామాల వాలంటీర్లు పాల్గొన్నారు.

# పురుగు మందుల పిచికారి పై రైతులకు అవగాహన

**పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** రైతులు పురుగు మందులు, రసాయనిక ఎరువులను పంటలకు పిచికారి చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్ కుమార్, వెల్దుర్తి ఎస్సై పి.చంద్రశేఖర్‌రెడ్డిలు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామంలోని రైతు మాసుంవలీ పొలం నందు రైతులకు పురుగు మందులు పిచికారి చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్, ఎస్సై పి.చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ పురుగు మందులను మోతాదుకు మించి పిచికారి చేయడం వల్ల పంటలకు, రైతు యొక్క ఆరోగ్యానికి నష్టం వాటిల్లితుందన్నారు. విచక్షణా రహితంగా జాగ్రత్తలు పాటించకుండా పురుగుల మందు పిచికారి చేయడం వల్ల కొన్ని సందర్భాలలో రైతుల నాడి దెబ్బతిని రైతు చనిపోవడానికి ఆస్కారం ఉందన్నారు. తగు జాగ్రత్తలు పాటించకుండా పురుగు మందులు పిచికారి చేయడం వల్లె దురదృష్టవశాత్తు రైతులకు ఏమైనా జరిగితే వారి కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని, కావున రైతు సోదరులు తప్పకుండా తగు జాగ్రత్తలు పాటించి పురుగుమందులను పిచికారి చేయాలని కోరారు. అనంతరం సింజెంట పురుగు మందుల కంపెనీ ఆధ్వర్యంలో 50 మంది రైతులకు ఉచితంగా ఏడిఏ, ఎస్సైల చేతుల మీదుగా పురుగుమందుల పిచికారి సేఫ్టి కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి ఆర్. అక్బర్‌భాష, సింజెంట కంపెనీ ప్రతినిధి వాసుదేవరెడ్డి, ఆర్‌బికె ఇంచార్జ్ సాంబశివుడు, రైతులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై, వ్యవసాయ అధికారులు, కంపెనీ ప్రతినిధులు, రైతులు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నటువంటి పండు అనే విద్యార్థి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడని ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రీ ఐ డి కె శాస్త్రి తెలిపారు. ఈ విద్యార్థి మూడవ తేదీన కర్నూలు అవుట్డోర్ స్టేడియం నందు జరిగినటువంటి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలందు పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యాడని పిడి దాదా పీర్ తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి గుంటూరు జిల్లా తెనాలిలో జరిగేటటువంటి రాష్ట్రస్థాయి పోటీల్లో మన జిల్లా జట్టు తరఫున పాల్గొంటాడని తెలిపారు. విద్యార్థి యొక్క అభినందన కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు అలాగే మిగతా ఉపాధ్యాయ బృందం శ్రీనివాసులు, మహబూబ్ బాషా, రవీంద్రారెడ్డి, శివశంకర్, రాజశేఖర్ రెడ్డి, మాబూ బాషా, మైఖేల్ విజయరాజు, మద్దిలేటి రాజు వారితోపాటు మహిళా ఉపాధ్యాయులు దేవమని, షఫీరూన్ మరియు పి ఈ టి భారతిలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ప్రారంభం


కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సర్పంచ్, ఆయా పార్టీల నాయకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ నందు శుక్రవారం గ్రామ సర్పంచ్ ముత్యాల శైలజ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుంకన్న, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఈఓఆర్డి నరసింహులు, వ్యవసాయశాఖ అధికారి ఆర్.అక్బర్‌బాష, యూనియన్ బ్యాంక్ మేనేజర్ హరికృష్ణ, హోమియోపతి డాక్టర్ భారతీ, బీజేపినాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పై గోనెగండ్ల పోలీసులకు ఫిర్యాదు



ఎస్ఐకు ఫిర్యాదు చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పై శుక్రవారం టీఎన్ఎస్ఎఫ్ సంఘం నాయకులు గోనెగండ్ల పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పత్రంను గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డికి అందజేశారు. కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సందర్బంగా టీఎన్ఎస్ ఎఫ్ మండల అధ్యక్షుడు బొగ్గురమేష్నాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం జగన్ మాటలు నమ్మి ఓట్లువేసిన యువత, విద్యార్థులు మోసపోయాని దీంతో మనస్థావంకు గురై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగాలు లేక జీవితం పైఏ విరక్తి చెంది దాదాపు 120 ఆత్మహ త్యలు చేసుకున్నారని ఇవి జగన్ మాయ మాటలకు జరిన హత్యలు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇందుకు బాధ్యత సీఎం వహించాలన్నారు. అందుకోసమే సీఎం పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. అధికారంలో రావడం కోసం ప్రజలకు మాయమాటలు చెప్పాడని మీ పిల్లలను డాక్టర్, ఇంజనీర్లును చేసే బాధ్యతనాదీ ఒక్క పైసా కూడా తల్లిదం డ్రులు పెట్టాల్సిన అవసరం లేదు మొత్తం ప్రభుత్వమే చూసుకుంటుందని చెప్పి అధికారం లోకి రాగానే మాట తప్పిన సీఎంగా మిగిలిపోయాడని ఆయన అన్నారు. ఒకవైపు పాఠశాల లు మూసి వేయడం మరోవైపు ఉపాధ్యాయుల కొరత, ఇంకొ వైపు పనికి రాని బైజూస్ లో అవినీతి మోతతో విద్యావ్యవస్థ నాశమై పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు బాలకృష్ణ రాజశేఖర్, రాంపురం రఫీక్ పాల్గొన్నారు.

# పాల బాక్సులతో మాకు ఎలాంటి సంబంధం లేదు..

**ఐసిడిఎస్ సూపర్ వైజర్లు వెల్లడి..**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రానికి సమీపంలో ఉన్న తుంగభద్ర దిగువ కాలువ రోడ్డు పై బుదువారం అంగన్వాడీకి సంబంధించిన 10 పాల ప్యాకెట్ల బాక్సులను పార వేసినట్లు శుక్రవారం సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు పెద్దకడుబూరు మండల ఐసిడిఎస్ సూపర్ వైజర్లు. విజయకుమారి. వీర గోవిందమ్మలు స్పందించారు. ఈ విషయమై శుక్రవారం పెద్దకడుబూరు గ్రామానికి చేరుకొని కాలువపై పడవేసిన 10పాల బాక్సులను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, పాల బాక్సులను పెద్దకడుబూరు. చిన్నకడుబూరు. మేకడోనా. గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు కాని, అయాలు కాని పాల ప్యాకేట్లను ఏక్కడ పారవేయ లేదని వారు అన్నారు. అయా గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి తాము కూడా విచారణ చే పట్టడం జరిగిందని అయితే ఎక్కడా ఏలాంటి పొరపాట్లు జరగలేదని అంగన్వాడీ కేంద్రాలకు అందాల్సిన పాల ప్యాకేట్ల బాక్సులు సక్రమంగానే అందాయని వారన్నారు. తమ కార్యకర్తులు. అయాలకు ఏలాంటి సంబంధం లేదని వారు తెలిపారు. ఒకవేళ అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే ఏజెన్సీ వారు ఎవరైనా ఎల్లేల్సీ కాలువ రోడ్డుపై పడవేసి ఉండవచ్చునేమో ఆ విషయం పైకూడా జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఏజన్సీ వారిపై కూడా విచారణ జరిపించమని తాము జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి. ఇతర అధికారులను కోరతామని వారు తెలిపారు.



